Regd No N.44
M. 3816

To Let

గోలకొండ పత్రిక

ప్రతిసోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము [illegible] ● హైదరాబాదు దక్కను [illegible] స్వభాను పుష్య శు. [illegible] [[illegible]] సోమవారము ● సంచిక [illegible]

రాష్ట్రీ దీవిపై భారతీయ యుద్ధసౌక దాడి

జపానీయ విమానాలతో బ్రిటిషు విమానాల పోరు

ఇండియా

భారతదేశపు పౌరాదళములోని, చిన్నసౌకలు కొన్ని, డిసెంబరు తేది రాత్రి బర్మాలో జపానీయ సేనలకు [illegible] సైన్యసారమున వెనుకనుండు [illegible] పడమటిదీరమున్న శీరంగుల దెబ్బలను వేసినవి. ఈ బ్రిటిషునౌకలపై దెబ్బలను వేయుటకై [illegible] జపానీయ విమానములు బంగాళా ఖాతముమీదికి రాగా బ్రిటిషు విమానములు వాటిని ఎదుర్కొని పోరాడినవి. జపానీయ విమానాలలో [illegible] విమానాలు నష్టముగా నాశనము చేయబడినవనియు, మరిమూడుకూడ నాశ [illegible] కనిపించినవనియు, ఇంకా ఎన్నో విమానములు చెడిపోయినవనియు అధికారుల ప్రకటనలో తెలుపబడినది.

బర్మా

బర్మాలో [illegible] జపానీయ సైనిక [illegible], ఈ క్రొత్త క్రీస్తుశక సంవత్సరారంభమున బ్రిటిషు సేనలను, భారతీయ సేనలను కలిసి ఆరంభించిన యాత్రయొక్క ఫలితముగ చుట్టును ముట్టడిలో చిక్కుకొనినపై ఎటుగాని తప్పించుకొని పోవుటకు మార్గములేక యున్నవి.

పసిఫిక్ ప్రదేశము

పసిఫిక్ ప్రదేశమందు అంతటను జపానువారి సేనలు తమపైకివచ్చుచున్న మిత్రమండలి సేనల నుండి ఆత్మరక్షణ చేసికొనుస్థితిలో నున్నవని అమెరికా సంయుక్త రాష్ట్రపు [illegible] కార్యదర్శి యగు [illegible] జనవరి [illegible] తేదిన పత్రికా విలేఖరులతో చెప్పినాడు.

డిసంబరు [illegible] తేదిన అమెరికా సంయుక్త రాష్ట్రము వారివిమానములు జపానుకు [illegible] మైళ్ళ కంటె తక్కువదూరములో నుండు పారాము షిర్ దీవిపై బాంబులను వేసినవి.

జపానుప్రాంతమున నుండి మార్షల్ దీవులపై అమెరికావారి నౌకలు బాంబులను వేయుచు నష్టములను కలిగించుచు న్నవి. జనవరి [illegible] తేదిన జరిగిన [illegible] దాడిలో [illegible] జపానీయ విమానములు అమెరికనుల వైమానిక దెబ్బలచే క్రిందికి కూల్చి వేయబడినవి.

న్యూగినీలో ఉత్తరసముద్రతీర ప్రదేశమందు సైదారువద్ద అమెరికనుల సేనలు సముద్రతీరము వెంట విస్తరించినవి. అమెరికనుల నౌకలనుండి [illegible] సేనలు [illegible] పోయినవి. న్యూగినీలో [illegible] ఉత్తరమునందు జపానీయ సేనలు [illegible] మైళ్ళ వాయవ్యదిశకుపోయి క్రొత్తస్థానములు ఏర్పరచుకొనినవి.

న్యూబ్రిటనులో కేప్ గ్లస్టర్ వద్ద గొప్పపోరాటము జరుగుచున్నది.

ఇటలీ

ఇటలీలోయుద్ధమందు భారతీయ సైనికులు ప్రశంసనీయమైన పనిచేయుచున్నట్లు తెలుపబడుచున్నది. భారతీయ సైనికులు మరఫిరంగుల దెబ్బల వర్షమునకు బెదరక సాహసముతో ముందుకుపోయి ముఖ్యమైన స్థానములను పట్టుకొనుచున్నారు. జనవరి [illegible] తేదినుండి [illegible] తేదివరకు [illegible] ఈ సేనలు [illegible] సైయిఋతిదిశయందు ఒక మైలుదూరమున రెండు ఎత్తుస్థానములనుపట్టుకొనినవి.

ఇటలీ తూర్పుభాగమున ఏడ్రియాటిక్ సముద్రతీరమువెంటబాటపై ఆర్టోనాకు ఉత్తరమునను, ఈ బాటతో సమానముగాపోవు మరొకబాటమీద [illegible] పోరాటములు జరిగినవి.

[illegible] పడమట మిత్రమండలి సేనలు కొంత ముందుకు సాగిపోయినవి.

కనడావారిసేనలు [illegible] ఆక్రమించి, [illegible] జర్మనుసైనిక శ్రేణులపై దెబ్బలనువేసినవి.

భారతీయ సైనికదళములను కనడావారి సేనలను బ్రిటిషువారిపక్షమున ఇటలీ తూర్పుభాగమునను, మధ్యభాగమునను ఉత్తరముఖములై రోంనగరంవైపు పోవుచున్నవని జ్ఞాపకముంచుకొనదగును.

ఇటలీ పడమటిభాగమున ఆమేరిధముగ రోం నగరమువైపు నడచుచున్న అమెరికనుల సేనలు [illegible] గ్రామమును సగమువరకు ఆక్రమించినవి.

ఆగ్రామములో ఇంకను పోరాటము జరుగుచున్నది. [illegible] ఒకమైలు సైయిఋతిదిశలో నుండు మౌంటె [illegible] ఎత్తుస్థానమును అమెరికనులు ఆక్రమించి [illegible] నుండి సెర్వారోకుపోవు రోడ్డుమీదుగా జర్మనుసేనలకు సరఫరాలు జరుగకుండ భేదించగల్గినవి.

ఇదియిట్లుండ జనవరి [illegible] తేదిన బ్రిటిషు సేనలును అమెరికనుల సేనలును కలిసి [illegible] పడమట ఒకచోటునుండి, [illegible] ఒకచోటు వరకు విస్తరించినపై క్రొత్తపోటును ప్రారంభించినవి. అవి రోంనగరానికిపోవుబాటయందు [illegible] వద్ద చేరి తమరెండు సేనలమధ్య జర్మను సేనలను అదిమివేయ [illegible].

ఇటలీతూర్పుభాగమందు పెస్కారాకు ఎడటను, పడమట [illegible] కొండలలోను [illegible] గొప్ప పోరాటములను [illegible] చాలచురుకుగా [illegible].

ఇటలీదూర్పుభాగమున పెసారో రేవుపై బ్రిటిషువారి యుద్ధనౌకలనుండి జనవరి [illegible] తేదిన ఫిరంగుల దెబ్బలు వేయబడినవి.

ఇటలీలో జర్మనుల సేనల వెనుక భాగములయందు వారలయుద్ధసామగ్రులు మున్నగువాటిపై బ్రిటిషువారియొక్కయు అరికనులయొక్కయు విమానాలు బాంబులను వేయుచు నష్టములను కలిగించుచున్నవి.

రష్యా

రష్యాలో రష్యావారిసేనలు తెల్ల రష్యా తంగమందు పోలాండుయొక్క [illegible] సరిహద్దును అనేకస్థానములలో దాటి జనవరి [illegible] తేదినాటికి రెండుపాయలై ఒకపాయ ఆపోలాండుసరిహద్దుకు పడమట [illegible] మైళ్ళ దూరములోనుండు సార్నీని, ఇంకొకపాయ అనేకరైలుబాటల కూడలియగు [illegible] జర్మనుసేనలయొక్క ప్రధానకార్యాలయమును అగు రోవానోను చేరబోవుచుండెను. ఇప్పుడు డాసిపర్ వంపులోని జర్మనుసేనలస్థితి అడుకత్తెరమధ్యచిక్కుకొనినట్లు అగుచున్నది.

పోలాండుప్రభుత్వమువారు [illegible] రష్యావారు మనభూమిని ఆక్రమించుకొందురాయని ఆందోళనచెందుచున్నట్లు కనిపించుచున్నది. పోలాండుప్రధాని రష్యాతో ఏదైనఒక అనుకూల సమాధానమును కుదుర్చుకొనుటకు [illegible] సంప్రదించుటచే అమెరికాసంయుక్త రాష్ట్రమునకు పోనున్నారని అనుకొనుచున్నారు. [illegible] ఇంతవరకు పోలాండు రహస్యంగా దాగియుండి దాని నాక్రమించియున్న జర్మను సేనలను ప్రతిఘటించుచుండిన పోలిషు దేశభక్తులకు పోలాండు ప్రభుత్వము వారు జర్మనులను ప్రతిఘటించవలసినదనియు రష్యనులకు ఎట్టి [illegible] కలిగించవద్దనియు తెలిపినారు.

భక్తకూటము

మ. ఘ. వ. నిజాంగారు ఇట్లు ఒక పత్రికలో ఫార్సీలో వ్రాసినారు.

ఫిరోజ్ జూరుజంగు అనురాగలో ప్రతిసంవత్సరం పాహాసియా భక్తకూటసభ చేయుచున్నాడు అతడు [illegible] యొక్క భక్తులలో నొకడని స్పష్టముగుచున్నది. దేవుడు మేలుచస్తే మేము పతిసంవత్సరం ఇక్కడ భక్తిసంపాదనార్థము రాగలము.

గమనిక

సంక్రాంతిపండుగ సెలవు వచ్చుటవల్ల గురువారమునాడు సంచిక ప్రకటించబడదు. మరల ఆతరువాత సోమవారము ప్రకటించబడును.

వ్యవస్థాపకుడు

కుంగన్ నగరము చైనీయుల వశమగుట

చైనాలో [illegible] రాష్ట్రపు ఉత్తరభాగమందు [illegible] నైఋతిదిశలోనుండు కుంగన్ నగరము చైనీయసేనల వశమైనది. ఆసేనలు [illegible] నదిని అనేకచోటులలో దాటినవి. [illegible] దక్షిణమున చైనీయులు అనేక [illegible] స్థానములను పునరాక్రమించిరి.

న్యూగినీలో జపానీయ సేనలు అడకత్తెరలో చిక్కుట

న్యూబ్రిటన్ పడమట అమెరికా సేనలదిగి కేప్ గ్లస్టర్ కు తూర్పు, పడమరలయందుండు ప్రదేశములను, [illegible] జలసంధి వాయవ్యద్వారమువద్దనుండు లాంగ్ [illegible] అనుదీవిని ఆక్రమించి కేప్ గ్లస్టర్ విమానాశ్రయమునకు ఒక మైలుదూరములోనికి పోయినవి. ఆరావే ప్రదేశమందు అమెరికనుసేనలయొక్క అగ్రదళములు జపానీయుల ఎదురుదాడుల దెబ్బలకు వెనుకకు మరలిపోయినవి.

న్యూగినీలో హువన్ ద్వీపకల్పమందు ఆస్ట్రేలియావారిసేన ఫిన్ష్ హేవన్ కు ఉత్తరమున [illegible] మైళ్ళ దూరమందు బ్లాంకర్ పాయింటుఅనుప్రదేశమును ఆక్రమించినవి. క్రొత్తగా అమెరికావారిసేనలు న్యూగినీ ఉత్తరసముద్రతీరమందు సైదారులోదిగి అక్కడి హార్బరును, విమానాశ్రయమును ఆక్రమించినవి. ఇప్పుడు జపానీయసేనలు అమెరికనుల, ఆస్ట్రేలియనుల సేనలమధ్య చిక్కుకొనిపోయినారు.

రివాల్వరు, తోటాలం చిక్కుట

అహమ్మదానగరు, డిసంబరు [illegible]

పోలీసులు ఒకగని సోదాచేయగా ఒక దేశీ రివాల్వరు, మూడు మంచితోటాలు, మూడు ఉత్త తోటాలును చిక్కినవి. అంగడిలో నుండినవానిని రక్షకుపేసిరి. (ఆ.ప్రె.)

ధాన్యం మాయం

జిల్లా ప్రధానస్థలాలలో ధాన్యంధర తగ్గించిన నాటినుండి ధాన్యం అమ్మకానికి వచ్చుటలేదు. గుల్బర్గాలో జొన్నలు రూపాయికి మూడుసేరు కష్టంమీద దొరుకుతున్నదనియు ఔరంగాబాదులో జొన్నలు దొరకనే దొరకవనియు తాలూకాదారు తనసిబ్బందిని గ్రామాలమీదికి వదలి దినం [illegible] మణంలు తెప్పించి అమ్మించుచున్నాడనియు తెలియవచ్చుచున్నది.

హిందూ, సిక్కు జాతుల ఐకమత్యానికియత్నము

అమృతసరు పట్టణమందు సర్దారు [illegible] గారుతన యింటిలో [illegible] చేసిహిందూ, సిక్కు లనాయకులను [illegible] డాక్టరు శ్యామప్రసాద్ ముఖర్జీ, డాక్టరు [illegible], మాస్టరుతారాసింగు మున్నగువారలు వచ్చిరి.

వారలందరు [illegible] హిందువులకును సిక్కులకును ఐకమత్యమును కుదుర్చుటకై ఆలోచన లనుచేసిరి.

జనవరి [illegible] తేదిన మైసూరు ప్రభుత్వపు న్యాయశాఖ కార్యదర్శి, నారాయణస్వామి నాయుడు హైదరాబాదు (దక్కను) నగరానికి వచ్చినారు.

జెయిలులో కాంగ్రెసు సేవకుని మరణము

శాసనోల్లంఘనమును గురించి లాహోరు జెయిలులో [illegible] సంవత్సరముల శిక్షను అనుభవించుచుండిన ఢిల్లీ కాంగ్రెసు సేవకుడగు [illegible] గారు [illegible] జబ్బుపడి డిసెంబరు [illegible] వ తేదిరాత్రి మరణించినారు. శవమును పంజాబు [illegible] సమితి [illegible] అమరుశానుదయమున దహనము జరుపబడెను. (ఆ.ప్రె.)

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర పుష్య శు॥ ౧౫ సోమవారము

అంతశ్శత్రు నిగ్రహము

క్రీస్తుశకపు నూతన సంవత్సరారంభమున దక్షిణ ఆఫ్రికా యూనియన్ రాజ్య ప్రజలను ఉద్దేశించి బ్రాడ్‌కాస్టుచేయుచు ఆరాజ్యపు ప్రధానియగు జనరల్ స్మట్సుగారు ఇపుడుజరుగుచున్న యుద్ధములో బ్రిటిషుమిత్రమండలికి విజయముకలిగినచో, మరల ఇంకొకసారిఇట్టియుద్ధము జరుగకుండగట్టిగా నిరోధింపబడినట్లు అగునని చెప్పి, "ఆ విజయము బాహ్యశత్రువులపైననే గాక మన అంతశ్శత్రువులపైకూడ సిద్ధించుగాక! అంతశ్శత్రువులనగా, స్వార్థపరత సోమరితనము, సంఘములో అన్యాయము, ఇంకను ఇతరములైన వ్యక్తిగతములును, సంగతములును అగు దుర్గుణములు. ఇపుడున్నదానికంటె ఎక్కువ ఉత్తమమైన ప్రపంచము, ఎక్కువదాక్షిణ్యముగల సంఘము, ఆధ్యాత్మిక యుద్ధములో ఆత్మనిగ్రహము — ఈ ఆదర్శములను మనమెన్నటికిని వదలకుందుముగాక"యని చెప్పిరి.

ఇంతవరకుప్రచారముపొందియున్న పాశ్చాత్య నాగరకపద్ధతిలో బాహ్యవిషయములకు చూపబడినశ్రద్ధ ఆంతరవిషయములకు చూపబడి యుండలేదు. ఏదైన రాజ్యపాలనలో కష్టములు కనబడినచో ఆరాజ్యపాలనకై అంతవరకున్న వ్యవస్థను మార్చి ఇంకొకవ్యవస్థను చేయుచుండుటయే పాశ్చాత్య చరిత్రయందు ఎక్కువగ కనపడుచుండునుగాని, పాలకుల గుణములవిషయమై అంత ఎక్కువ శ్రద్ధచూపినట్లు కనిపించదు. విద్యాబోధనకు సంబంధించిన విషయములలో కొఱవలు కనపడినపుడు అంతవరకుండిన విద్యాశాఖ సంబంధమైన వ్యవస్థనుమార్చి మరొక క్రొత్త వ్యవస్థను ఏర్పాటుచేసెదరేగాని, కనబడిన కొఱవలకు ప్రాతవ్యవస్థలోఉండి పనిచేసినవారల గుణములలో కారణములు కనపడునేమో శ్రద్ధగాచూడరు. ఒకసారి డాక్టరురవీంద్రనాథటాగూరుగారు తనకు రాజ్యపాలన బాగుండుటకుగాను దానిని సుగుణవంతులు నడిపించిన నమ్మకముగా నుండును గాని, వ్యవస్థలయందు విశ్వాసములేదని చెప్పియున్నారు. ఈవ్యవస్థ కాదని ఆవ్యవస్థ, ఆవ్యవస్థకాదని ఇంకొకవ్యవస్థ— ఈప్రకారముగా ఈలోకమందు ఎన్నెన్నియో వ్యవస్థలు మారినవికాని బలవంతులు తమ ఇంద్రియ లౌల్యమును తృప్తిపరచుటకై న్యాయమును తృణీకరించి బలహీనులను పీడించుచుండుటలు ఈలోకమునందుఎప్పటివలెనేయున్నవి. కేవలము బాహ్యవ్యవస్థలను బాగుచేయుటలో సరిపుచ్చుకొనుచుండుటలో గల లోపను ఈవిధముగవిశదమగుచునేయున్నది. అందువల్ల అంతశ్శత్రునిగ్రహమును- అనగా మనభారతీయులు చెప్పునట్టి ఇంద్రియ చాపల్య నిగ్రహమును, అరిషడ్వర్గ నిగ్రహమును గురించి ఇప్పుడు పూర్వముకంటె ఎక్కువ శ్రద్ధ వహించుట మిక్కిలి అవసరమని తెలుచున్నది. ఇంద్రియ చాపల్యములేని సుగుణవంతులైనవారలు రాజ్యముచేయుచున్నపుడు రాజ్యపాలనకై ఎట్టిబాహ్య వ్యవస్థయున్నది అను ప్రశ్నతో వ్యర్థముగా ఇప్పటియంత బాధపడవలసిన అవసరముండదు పాలకుల, వారిక్రింది అధికారుల గుణములలో లోటులుఏర్పడినపుడు ఎటువంటి వ్యవస్థయైనను రాజ్యక్షేమమును సరిగా రక్షించజాలదు.

జనరల్ స్మట్సుగారు ఈసారిబాహ్యశత్రువును జయించుట చాలదనియు, అంతశ్శత్రువులను జయించుటకూడ అవసరమనియు గ్రహించి, ఆవిషయమును క్రీస్తుశకపు నూతన సంవత్సరారంభమున మననము చేసియుండుట సంతోషవిషయము. కాని ఈగ్రహించుట పాలకులందరును గ్రహించి, మననముచేయుటయేగాక ఆచరణ చేసినగాని ఫలితముండదు. జనరల్ స్మట్సుగారు లండనులో "యంపైర్ పార్లమెంటరీ అసోసియేషను"లో ఉపన్యాసమందు ఈ యుద్ధము ముగిసెనతర్వాత ప్రపంచము అంతటిపైనను అధికారము బ్రిటను, అమెరికా, రష్యాలకుమాత్రము పంచవలెననిసూచించిరి. బ్రిటనుక్రింద బ్రిటిషు సామ్రాజ్యము ఇప్పటివలెనే ఉండవలెననిరి. కాని వారుచేసిన ఒకచమత్కారమేమనగా, బ్రిటిషు సామ్రాజ్యంలో ఇపుడు ౬ డొమినియనులకు వాటిచుట్టుపట్ల ఉండే రాజ్యములపై అధికారము కావలెనని ఆశపడిరి. అంటే అప్పుడు స్మట్సుగారు దేనికి ప్రధానమంత్రియో ఆదక్షిణ ఆఫ్రికా యూనియను డొమినియనుకుకూడ కొంతవరకైనను సామ్రాజ్యానుభవకాంక్ష తీరగలదు. బ్రిటను, అమెరికాలు ఒకటిగా కలిసియుండవలెనను సూచనను గురించి వారు,ఆవిధంగా మళ్లీ బ్రిటను, అమెరికాలు వేరే ఒక కూటముగా ఉన్నచో రష్యా అంతటి పెద్దరాజ్యానికి అనుమానం కలుగవచ్చునని భయపడిరి. కాబట్టి రష్యాకు పెద్దభాగమిచ్చి సంతృప్తి పరచవలసినదే. తక్కిన చిన్నరాజ్యముల జనులు మనుష్యులుకారా? పెద్దరాజ్యములవారలు ఆవిధంగా సామ్రాజ్యాలను ఏలుచు అనుభవించుచుండ వాటిక్రింద చిన్నరాజ్యాలు ఏవిధముగా సామంతస్థితిలో ఉండగలవు? వాటికి కడుపులో మంటగా ఉండదా? వాటిని బలవంతముగా లొంగదీసి ఉంచుకొనుటయేకదా! వాటి క్రోధాగ్ని ఎప్పటికైనను మరొక యుద్ధదావానలముగ పరిణమించదా?

స్మట్సుగారి 'యంపైర్ పార్లమెంటరీ అసోసియేషను' ఉపన్యాసము స్వదేశీయులకిచ్చిన క్రిస్మస్‌పండుగ సందేశమునకంటె పూర్వము జరిగినది. అందువల్ల స్మట్సుగారు ఆ అసోసియేషనులో ఇచ్చిన ఉపన్యాసము దానితర్వాత ఇచ్చిన క్రిస్మస్ సందేశములో చెప్పిన సిద్ధాంతములకు విరుద్ధమని గ్రహించి ఆ పూర్వోపన్యాస సూచనలనువదలుకొనినచో లోక కల్యాణము ననుసరించి వర్తించుకొనినవారగుదురు. స్మట్సుగారి పాలనయందు దక్షిణాఫ్రికాలో భారతీయులను హీనజాతులనుగ చూచుచున్నారు. ఇదంతయు తొలగవలెను. ఒకదేశమువారు మరొకదేశముపై అధికారము కలిగియుండుపద్ధతి పూర్తిగా పోవలసినదేగాని, స్మట్సుగారుసూచించినట్లు సామ్రాజ్యములో సామ్రాజ్యములు ఏర్పడుటకూడ న్యాయవిరుద్ధమైనదే; భారతదేశము, బర్మా, మొదలగు దేశముల వ్యవహారములయందు జపానేగాని, మ ఏదేశమేగాని ఏవిధమైనట్టిగాని ఒత్తిడితో జోలి పెట్టుకొనుటయు న్యాయానికి విరుద్ధమైనదే.ఇదంతయు పోవలెను.

స్మట్సుగారు కోరినట్లు యుద్ధములో శత్రువుపై విజయముతోకూడ అంతశ్శత్రునిగ్రహము ఏర్పడుటకంటె యుద్ధములో విజయానికి ముందే అంతశ్శత్రునిగ్రహము ఏర్పడినట్లయిన, యుద్ధ విజయమువల్ల పొరపాటుననైనను గర్వాంధత కలుగకుండ తప్పిపోగలదు.

—=

నిజాం రాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు హై. ద.

సుభాను. శ్రీ నిజాం ప్రభువరేణ్యుల శీతలచ్ఛత్రచ్ఛాయలో అభ్యుదయమునంది. నిజాం రాష్ట్రమునందలి తెలంగాణమునకు ప్రతినిధిగా పై పరిషత్తు ౨౬-౫-౧౯౪౩నాడు రెడ్డి విద్యార్థి వసతిగృహమునందు శ్రీలోకనంది శంకరనారాయణరావుగారి అధ్యక్షతలో జరిగిన ఆంధ్ర సారస్వత సభవారిచే నెలకొల్పబడినది. సుమారు ౨౦సంవత్సరములక్రిందట ఏర్పడిన ఆంధ్రజనకేంద్రసంఘము తెలంగాణములో పలుతావులఆంధ్రగ్రంథాలయములేర్పఱచియు, 'లక్ష్మణరాయ పరిశోధక మండలి' ననుబంధ సంస్థగా స్థాపించియు కొంత సారస్వతసేవచేసినదికాని, అది క్రమముగా ఆంధ్ర మహాసభగామారి ప్రజల రాజకీయార్థిక సమస్యలనే యెక్కువగా విచారింపఁ బొచ్చుటవలన, దానికాంధ్రభాషా సారస్వతములతో సంబంధము తగ్గుచువచ్చెను. అందుచే, రాజకీయములతో పొత్తుగా సంబంధములేక, కేవలము ఆంధ్రభాషా సారస్వత సంస్కృతుల రక్షణ ప్రచారముచేయుటకై యొక ప్రత్యేక సారస్వతసంస్థ తెలంగాణమున అవసరమేర్పడినది. గద్వాల, వనపర్తి ఇత్యాది సంస్థానములలో కవిపండితసన్మానములు జరుగుచునేయున్నను, బహుభాషారక్షణ బాధ్యతగాను ప్రభుత్వమువారు తమ విద్యావిధానమున కడమభాషలతోపాటు ఆంధ్రభాషనుగూడ ఆదరించుచున్నను. ఇతర నాగరకదేశములతో పోల్చినచో మనరాష్ట్రమున తెలుగు భాషాస్థితి ఇంకను వెనుకబడియేయున్నది. అందుచే ప్రభుత్వముగారి కృషికి చేయూతగా; ప్రజలుకూడ తమబాధ్యత గుర్తించి, తమతమభాషాసంస్కృతుల వ్యాప్తియందు మంద దుగుచేయుట యెంతయు అవసరమైనది. తమ కార్యమున ప్రజాసాహాయ్యము లభించినంతలకు ప్రభుత్వమువారెంతయు సంతసింపగలరని మనము నిశ్చయింపవచ్చును. రాష్ట్రములోని కవులు,పండితులు, వివిధరచయితలు తమ రచనలను ప్రకటించుటకే అవకాశములేక, దాచియుంచవలసినవారైయున్నారు. ఇంగ్లీషు, సంస్కృతము, ఉర్దూ, హిందీ వంటి యితరభాషలనుండి మనభాషలోని కనువాదముచేసికొని తెలుగుసారస్వతము పెంపుచేయుటయేగాక, ఆంధ్ర సారస్వతమునందలి యుత్కృష్ట విషయములను పైభాషలలోనికి గూడ అనువదించి ఆంధ్రసంస్కృతిని ఇతరభాషాసోదరుల కందిచ్చుట మనకెంతయు విహితకృత్యము. అంతేగాక ఆంతరంగికముగా ఆంధ్రసంస్కృతి నన్నిశాఖలయందును ప్రదర్శించు ఆంధ్రగ్రంథము లెన్నియేనియు ప్రకటితము కావలయును ఆగ్రంథములు తెలంగాణమునందలి గ్రంథాలయములన్నిటను నిండిపోవలయును. ఆంధ్రప్రజ గ్రంథములను విధిగా చదివి తమ సంస్కృత్యభివృద్ధి కాపాడుకొనవలయును. ఆ ధ్రుతము ఏయితరజాతులకును తీసిపోవదని రుజువుచేయుట ఇట్టి పరిషత్తుల ముఖ్యకార్యము. ఇంతటికార్యభారమును, దాని లక్షలపైగా మనరాష్ట్రమున ఆంధ్రులుండియు, ఉదాసీనతతో ప్రభుత్వమువారిపైనమోపుట ధర్మముకాదు. అందును తెలంగాణమున సంస్థానాధీశ్వరులకును దేశముఖులకును, వణిక్ప్రముఖులకును ధనాఢ్యులకును నిజముగా కొదువలేదు. వీరందఱిలో ఆంధ్రభాషాసారస్వతముల ద్వారమున సంస్కృతిరక్షణ ప్రచారావశ్యకతను గూర్చి అభిమానము గల్గించినయెడల, అట్టిపరిషత్తున కెన్నటికినను పతనము కలుగదు. ఇట్టి మహోద్దేశముతో 'నిజాం రాష్ట్రాంధ్ర సారస్వతపరిషత్తు' స్థాపింపబడినది.

స్థాపింపబడిన నాటినుండియు, పైపరిషత్తు ౨౦ సభ్యులతోగూడిన యొక కార్యనిర్వాహకవర్గము చే పాలింపబడుచున్నది విశేష మేమనగా అందు తెలంగాణమునందలి ౧౬ జిల్లాల ప్రతినిధులుగూడ నుండుటచే పైపరిషత్తు తెలంగాణపు ప్రజల అభిమానము సంపాదింపగల్గుచున్నదో తెలియుటయేకాక, ఆ తెలంగాణపు భాషాసారస్వతరక్షణ ప్రచారముల కిట్టి బాధ్యతవహించియున్నన్ కోరద విశదము కాగలదు. పరిషత్కార్యనిర్వాహకవర్గము ప్రథమవార్షిక ప్రణాళిక నిర్ణయించుకొని, ప్రధానముగా హిందీప్రచారక మండలివారు జరుపుచున్నట్లు తెలుగులో పరీక్షలు జరుపుట, సాంకేతిక పదముల పట్టికలను సిద్ధపఱచి ప్రచారములోనికి తెచ్చుట, జిల్లాలలో పరిషచ్ఛాఖలను స్థాపించి వాటి ద్వారమున పరిషత్కార్యములను నిర్వహించుట అను కార్యములను సాధించుటకు పూనుకొనెను, కా. ని. వర్గము ఉపసమితుల నేర్పఱిచి, వాటిమూలమున కార్యతత్పరత్వమును సాధించుచున్నది. కొన్ని ఆవాంతర కారణములచే పరిషత్తు స్థాపనదినమునాటి సభ్యులు చాలించుకొనుటయు, వారిస్థానమున క్రొత్తసభ్యులుచేరుటయు తటస్థించినది. వివరములన్నియు వార్షిక నివేదికలో విపులముగా తెల్పబడును.

ఇంతవఱకు జరిగిన పని

పరిషత్తు నెలకొల్పబడి యిప్పటి కించుమించు ౫ మాసములైనది. నడుమనడుమ కొన్ని అభ్యంతరము లేర్పడినను, వాటినిలక్ష్యపెట్టక క్రొత్తసైచుకొని యిప్పటికి కార్యమూరత ప్రకటింపగల్గుచున్నది. (౧) ఈ సంవత్సరము 'ప్రవేశపరీక్ష' యొకటి జరుపుటకు నిశ్చయింపబడినది. దానినిగూర్చి గోల్కొండ పత్రికలో ప్రకటింపబడిన వెంటనే, జిల్లాలనుండి పరీక్షకు గూర్చుండదలచిన విద్యార్థులెందరో అత్యుత్సాహములో బయలుదేఱియున్నారు, కా.ని. వర్గము మొదట నిర్ణయించిన పాఠ్యగ్రంథములలో పెక్కు దొరకకపోవుటచే, తరువాత వాటినిమార్చి క్రొత్తపుస్తకములు చేర్చబడినవి. అవియన్నియు దొరకకుండుటచే విద్యార్థులకే యాసౌకర్యములను మందు కలుగవు.

పరీక్షాకేంద్రము లిప్పటికి ౧౬ ప్రాంతములకేర్పడినవి. విద్యార్థులు మార్చి౧౫ తేదీలోపుగ అభ్యర్థిపత్రమును ౦-౩-౦ బిళ్లలుపంపి తెప్పించుకొని, ఒకరూపాయి రుసుము చెల్లించుచు, దానిని పూర్తిచేసి పంపవలసియుందురు, పరీక్షలు౧౯౪౪ జూలై నెల౯,౧౦ తేదీలలో జరుగునట్లు నిర్ణయింపబడినది, మొదటపరీక్షలు ౧౯౪౪జనవరిలో జరుగ తీర్మానింపబడినను, పాఠ్య పుస్తకముల అలభ్యవలన అట్లుమార్పుఏర్పడెను. (వెనుక ౨-౩-౪౩నగోల్కొండ పత్రికలో ప్రకటింపబడినట్లు ప్రవేశపరీక్షలో సాహిత్యమునకు గణితము, చరిత్రకు ౨ను. లోకజ్ఞానమునకు ౨ను ప్రశ్నపత్రము లుందురు.. పరీక్షలో నుత్తీర్ణులగు విద్యార్థులకు ప్రథమద్వితీయ బహుమతులు రు౧౧,౫లును, అభ్యర్థినులకు ౨౫రు. ప్రత్యేక బహుమానమును పరిషత్తువారు నిర్ణయించియున్నారు.

(౨) సాంకేతిక పదములు సు. ప్రతాపరెడ్డిగారు సేకరించినవి కొంతవఱకు సిద్ధమయి, ఉపసమితీ నిర్ణయమున కెదురుచూచుచున్నవి. అయినను ఈ విషయమున పని మందముగా నడచుచున్నదని చెప్పుకతప్పదు (౩) మొదట పరిషత్తువారు, ఆంధ్రుల సాంఘిక చరిత్ర, భారతరాజ్యాంగ చరిత్ర, మనస్తత్వశాస్త్రము అనుగ్రంథములను వ్రాయింపదలచిరికాని, చివరకు తిరుపతి విశ్వవిద్యాలయమువారు ప్రకటించి యుండుటచేతను, రెండవదానిపై కొన్ని మంచిగ్రంథము లున్నట్లు తెలియవచ్చుటచేతను, ఆంధ్రుల సాంఘిక చరిత్ర మాత్రము ఈయేడు వ్రాయుటకు నిశ్చయింపబడినది పనిచురుకుగా నడచుచున్నది. బహుశః రాబోవు వార్షికసమావేశమునకు లోపుగా పూర్తియైపోవును. పైదానివంటి యుద్గ్రంథములే ప్రకటించుచువచ్చినచో, పరిషత్తు ప్రజాసామాన్యమునకు అచిరకాలములో తగిన సేవచేయజాలకపోవునని భయపడి, కా. ని. వర్గమువారు "ప్రజా సారస్వత ప్రచురణము" అను పేర దాదాపు ౭౫పుటలకుమించని పుస్తకములను అవకాశముండినన్నిసార్లు సంవత్సరములోపుగ వేయింపవలయునని తలపెట్టినారు. అట్టి పుస్తకములు ఆంధ్రులచరిత్ర, చుక్కలు, సంగీతము సినీమా భారతదేశపరిపాలన, వార్తాపత్రిక, భారత ఆర్థికవ్యవస్థ, భారతదేశచరిత్ర, పాశ్చాత్య తర్కశాస్త్రము, ఆంధ్రసాహిత్యచరిత్ర, రాజకీయశాస్త్రము. అను విషయములపై వ్రాయింపబడుచున్నవి. వీటివనియు చురుకుగా జరుగుచుండుటచే వార్షికోత్సవములోపున మొదటిగ్రంథావళిని ప్రజలకుసమర్పింపగు ఆశగలదు. (౪) ఇంతవఱకునరంగలు, ఆత్మకూరు జిల్లాలలోనేగాక, ఖమ్మంమెట్టు, ఆలంపూరు జనగామవంటి, తాలూకాగ్రామములను పరిషత్తు శాఖలు స్థాపింపబడినవి. కడుముజిల్లాగ్రామములయందు శాఖలు స్థాపించుయత్నములు వివిధ[illegible]చున్నవి గా వార్షికోత్సవమువాటికి అకార్యములు పూర్తికావచ్చును. ఇంతేగాక రాష్ట్రమునందలి యితరాంధ్ర సారస్వతసంస్థలను కొన్ని ర్వాహకుల అంగీకారములో మనపరిషత్తుకు అనుబంధములుగా చేర్చుకొనబడుచున్నవి, అప్పుడు రాష్ట్రమునకంతటికి పరిషత్తుకేంద్రసంస్థను, కడమవియనుబంధములుగనుండినవో, అదియెంతటికో భావంతమైన పరిస్థితియో భావుకులగు పాఠకులు గ్రహింపగలరు. (౫) ఈ సంక్రాంతిపండుగ అయిన, తర్వాత 'తెలంగాణము' యొక్క అన్నివిషయము అనుగూర్చి అనగా, చరిత్ర, పరిపాలన, సాహిత్యము,కర్నాటకము విద్యప్రబోధ్యములు, వ్యవసాయము, వ్యాపారపరిక్రమములు, ప్రజాజీవనము, అనువాటినిగూర్చి హైద్రాబాదులో ప్రముఖులచే ఉపన్యాసములిప్పించి, వాటిని గ్రంథరూపముగా ప్రచురింపనుద్దేశము, ఉపన్యాసముల సూచి సిద్ధముగానుండుటవలన, ఇదివఱకనుగా కానవచ్చుటలేదు.

ఆర్థికస్థితి

ఇంతటిమహత్తరమైన యుద్దేశముతో బయలుదేఱిన సారస్వతపరిషత్తు ప్రజలకుల ధనసాహాయ్యములేక తనధర్మమును నిర్వహింపజాలదు కావున, కా.ని.వర్గమువారు ఆలోచించి, ఈ సంవత్సరపు ప్రణాళిక నాచరణయోగ్యముచేయుటకు ఒక్కరు ౫,౦౦౦లకు మాత్రమే విజ్ఞప్తిచేసియున్నారు. వెంటనేసునూరు రు ౨౬౪౫ ధనదినములపర్యాయములో సమకూరినవి. శ్రీ మాడపాటి హనుమంతరావు గారు కోశాధ్యక్షులుగానుండి వ్యవహరించుచున్నారు భాతలకేర్లు గోల్కొండపత్రికా ద్వారమున ఎప్పటికప్పుడు ప్రజామహాశయులకు తెల్పబడుచు నేయున్నవి, వారందఱికిని పరిషత్తు కృతజ్ఞతాభివందనములు ఇందు సమర్పించుకొనుచున్నారు.

ఉపసంహారము

పరిషత్తు స్థాపనోద్దేశములు, అదియింతవఱకు నిర్వహించిన కార్యక్రమములు, ఆర్థికస్థితి మొదలగు విషయములు విన్నవించితిని. ఇట్టిది, ఓక స్థాపితమైన తర్వాత ప్రజాసాహాయ్యములేక వెనుకపడకున్న, అపకీర్తి లేకుండ ఆంధ్రమహాశయులగు మీరెల్లరుచూడవలెను. భారము మీఅందరిఆధారమునైనదే ఈ పరిషద్ద్వారమునిల్చియున్నదని మనవి చేయుచున్నాను రాబోవువిషయములను ముందు ముందు పత్రికాముఖమున తెల్పగలము. పరిషద్విజయమునకై మీయందరితోపాటు భగవానుని ప్రార్థన,

విధేయుడు

బి. వేం. శేషయ్య,

సం॥ కార్యదర్శి ౧౦-౧-౪౪.

———

రోవరిన్‌నికొలాస్ అను రష్యాదేశపు కళాభిజ్ఞుడు హైదరాబాదునగరమునందలి కళల చేతిపనుల బడితోపిల్లల తెలివిని, ఆ బడియొక్క సేవను మెచ్చుకొనుచు 'డి.పి.' ప్రతినిధితో మాట్లాడినాడు. అజంతాచిత్రములను రక్షించుటకై హైదరాబాదు ఆర్కియాలజీవారు చేయుచున్నకృషిని మెచ్చుకొనినారు. కళాభిమానులు ఇతరజాతులవారలతో కళాభివృద్ధిపొందుమార్గములను కనుగొనుటలో దోహదము చేయుచుండవలెనని నారు.

* *

హైద్రాబాదు బట్టలవర్తకులసంఘమువారు ఆవరికె వేతన బట్టలకమిషనరుఅగు ఖాన్‌బహాదర్ సయ్యద్ మొహియుద్దీన్‌గారిని దర్శించి తమకష్టాలను తెల్పుకొనిరి. కమిషనరుగారు రూ ౫౦౦౦లకు మించని విలువగల సరకులనువిక్రయించు దుకాణదారులనుగురించి ముద్రలువేయుట, ధరలనుఆలోకించుటలను విషయాలలో ఉదయించేసమస్యలను పరిష్కరించుఅధికారమును బట్టలవర్తకుల సంఘానికి ఇచ్చుటకు ఒప్పుకొనినారు ౧౯౪౩ ఆగస్టు ౧ వ తేదికిముందు తయారు చేయబడిన బట్టలను ౧౯౪౪ మార్చి అంతములోగా అమ్మివేయవలెనని నారు.

౧౯౪౩ జూలై౩౧తర్వాత తయారైనము ద్రవేయబడినబట్టలధరలు నిర్ణయించబడినవి. అధరలు వర్తకులకు పంపబడగలవు. వాటిని దుకాణాలవద్ద బహిరంగముగా క్రేలకట్టవలెనని కూడ ఆజ్ఞయున్నది.

బట్టల కమిషనరుగారి ఆజ్ఞలను ఉల్లంఘించు వర్తకులలైసెన్సులు రద్దగుటయేగాక, వారలకు హైదరాబాదురక్షణ నియమాల ననుసరించిశిక్షలు కూడ వేయబడును.

* *

నిజాంరాష్ట్రంలో హైదరాబాదునగరంనుండి జిల్లాల కేంద్రపట్టణాలకన్నిటికి టెలిఫోనులు పెట్టవలెనని ప్రభుత్వమువారు తలపెట్టినారు.

* *

హైదరాబాదు సంస్థానములో యస్. యస్. యల్. సి. పరీక్షకు విద్యార్థులకు తయారుచేసే బళ్ళలో ఏమినేర్పించుచున్నది ఏభాషలో నేర్పుచున్నది తెలుపవలసినదని మదరాసు విద్యాపీఠపు అధికారులు విచారించుచున్నట్లు తెలియుచున్నది.

— —

సుభాషచంద్రబోసు చిత్రముల జప్తు

పాలఘాటు, జనవరి౭

జనవరి౧వ తేదీన పోలీసులు ఈ పట్టణములోను, తాలూకాలలోను దుకాణాలనుండి సుభాషచంద్రబోసు పటములను జప్తు చేసికొనిపోయిరి. క్యాలెండరులనుచేసే ఒక దుకాణములో నుండి వందలకొలదిప్రతులు పట్టుకొనిపోబడినవి.

(యు.ప్రె.)

ధాన్య సంగ్రహణము

కరీంనగరము జిల్లా రైతుల కష్టస్థితి

ప్రభుత్వానికి జిల్లా ఆంధ్రసంఘమువారి విజ్ఞప్తి

(స్వ. వి.) హైదరాబాదుదక్కన్ జనవరి ౫ కరీంనగరముజిల్లా ఆంధ్రమహాసభయొక్క అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శుల సంతకముతో ఆ జిల్లాలో ధాన్యసంగ్రహ విధానముయొక్క అమలునందు ఆజిల్లాయొక్క ప్రత్యేక స్థితివల్ల రైతులకుగల కష్టములనుగురించి మ.ఘ.వ. నిజాం ప్రభుత్వము వారి సప్లయి శాఖాధికారికిని, ఆదాయ శాఖాధికారికిని పంపుకొనబడినది

కరీంనగరముజిల్లాలో పునాసపంటలలో పండించబడుధాన్యములలో పచ్చజొన్నలు. మొక్కజొన్నలు ఎక్కువ విస్తీర్ణములో సాగుచేయబడును. అదియే బీదరైతులకు. వ్యవసాయకూలీలకు ఆహారము. అందులో పచ్చజొన్న పైరులు వర్షాలు బాగుగా అవసరమైనపుడు తక్కువయగుట చేతను తర్వాత కురిసినచో పాడైపోయిన సమయములో అతిగా కురియుటచేతను ఎకరానికి రూపాయలో రెండణాలకంటెకూడ తక్కువగానే పచ్చజొన్నలు పండినవని విజ్ఞప్తిలో తెలుపబడినది. మొక్కజొన్నలు బావులక్రింద రూపాయలో పది అణాలు పండినవి, కాని ఈబావులక్రిందిభూములు మొత్తము ఈజిల్లాలో మొక్కజొన్న వేసేభూములలో ఎనిమిదవభాగముమాత్రమే.తక్కిన మొక్కజొన్నభూములలో రెండణాలపంటకూడరాలేదు బీదరైతులు రెండుమాసాలనుండి మొక్కజొన్నలే ఆహారంగా వాడుచుండుటవల్ల అదిన్నీ చాలామంది రైతులవద్ద అయిపోయినదని విజ్ఞప్తిలో తెలుపబడినది

అబీపైరు రోగాలవల్ల, కీటకాలవల్ల దాదాపు మూడొంతుల విస్తీర్ణంలో తలఫ్ మాలు యోగ్యమైపోయినది. నీరు తక్కువగుటచే మొత్తం ఆయాకట్టులో దాదాపు నాలుగవవంతు అబీమాత్రమే సాగైనది. అనేక ప్రదేశాలలో ప్రభుత్వానికి చెల్లింపగలంత పంటయైనను లేదు. మొత్తంమీద పంట రెండణాలు పండినది? ఈసంవత్సరము ఈజిల్లాలో బియ్యపుకరువు రావచ్చును.

ఈజిల్లాలో గతసంవత్సర ధాన్యమునంత రైతులు అమ్మివేసినారు, ఇతర పునాసపంటలుకూడ నష్టమై, రైతులఆహారస్థితి, ఆర్థికస్థితి అధ్వాన్నమైనవి, నూటికి ౭౫గురు రైతులవద్ద ధాన్యంబొత్తిగా లేదు. కొన్ని గ్రామాలలో ప్రతిశతి ౫౦మంది వద్దకూడ అంతే. వీండ్లను బలవంతపెట్టితే, ధాన్యాన్ని కొని తెచ్చి చెల్లించవలసిన వారే అందుకును వారిఆర్థికస్థితి సమర్థంగా లేమి.తమచేతికివచ్చిన కొద్దిధాన్యమును అప్పుతెచ్చితిన్న దానిక్రింది కి,నాగులకు ఖర్చుచేసికొన్నారు. ఇప్పటి నుండి యే ధాన్యందొరుకుట కష్టమైనది. ఈజిల్లాలో తాబీ చాలతక్కువ సాగుఅగును పునాస జొన్నపండే ప్రాంతాలలో రబ్బీజొన్నసాగు జేయరు. రబ్బీ జొన్నసాగు జేసేప్రాంతాలు తక్కువ.

పైవిషయములను విజ్ఞప్తిలో ఉపోద్ఘాతముగా తెలుపబడినవి. ఈవిషయములు జిల్లానలుమూలప్రదేశాలనుండి ఆంధ్రమహాసభ కార్యకర్తలనుండి వచ్చిన నివేదికలను బట్టియు,విజ్ఞప్తి పైసంతకములను జేసినవారలు కొన్నిగ్రామాలలో విచారణజేసి తెలుసుకొనిన దానినిబట్టియు, రూఢిపడినట్లు తెలిపిన తర్వాత, విజ్ఞప్తిపత్రమందు ఈ క్రిందివిధముగా తెలుపబడినది.

ఈజిల్లాలో ధాన్యవసూలు మొదలైనది, ధాన్యములేని రైతులనుకూడ చెల్లించటానికిబలవంతపెడుతున్నారు ఎంతోకష్టంలో ౭౨ రూకు పల్లా చొ॥ పచ్చజొన్నలు ౭ర రూ చొ॥ వరిధాన్యం కొనితెచ్చి చెల్లిస్తున్నారు. కరీంనగరము తాలూకాలోని రుక్మాపురం గ్రామంలో గాండ్లపీరయ్యఅను రైతు ఒక వ్యవసాయ పశువునమ్మి ౭౨రూ చొ॥ జొన్నలుకొని చెల్లించినాడు. ఈగ్రామంలోనే వెంకటరాజయ్య అనురైతు తనకున్న రెండెద్దులలో నుండి ఒక ఎద్దును ధాన్యంచెల్లించడానికి అమ్ముకున్నాడు. దీనిపర్యవసానంగా అతను సాగుమొదలుపెట్టిన తాబీ ఎండేపరిస్థితి ఏర్పడినది. గాండ్లవెంకయ్య అను ఇంకొక రైతుగూడ ఇంకొక పశువునమ్మి ధాన్యంచెల్లించినాడు, ఇది ౧౧౦బహోమన్ ౧౩౫౩ ఫసలీ నాటివరకు జరిగింది. అప్పటికి వసూలు మొదలై ఒకరోజైనది. ఆగ్రామములోనే అయిలమ్మ, కౌరిమల్లమ్మ, గాండ్లపీరయ్య మున్నగు రైతులు ధాన్యం చెల్లించినతరువాత తమపిల్లలను ఒడిలోనికి తీసుకొని దినమంతాఏడ్చినారు. నగునూరు గ్రామంలోను ఇటువంటి సంఘటనలేజరిగినవి. ఈగ్రామములో పెంచాల రత్నయ్యఅను రైతువద్ద ఏమీ ధాన్యంలేకుండెను, ధాన్యం చెల్లించే శక్తిలేక భయానికి భార్యాపిల్లలతోగూడ గ్రామంవిడిచి ఎక్కడికో పారిపోయినాడు. గ్రామంవిడిచి వెళ్ళడానికిముందురాత్రి తాను, భార్యాపిల్లలు ఉపవాసముండిరి, ఇటువంటివార్తలు ఇతరగ్రామాలనుండి కూడ మాకుచేరుచున్నవి. వసూలుసందర్భములో రైతులకు వసూలుయొక్క అసలుఉద్దేశము చెప్పి వారిలో దేశభక్తి పురికొల్పడంలేదు. ధాన్యం లేక

పోతే ఏఆస్తి ఉంటే అది అమ్మి ధాన్యం చెల్లించవలెనని నోటిమాటలుగా ఆజ్ఞాపించబడుచున్నది. గ్రామకమిటీలలో సభ్యులు అధికారుల బెదరింపులకు భయోత్పాతముచెందియున్నారు. గ్రామంలో ఏరైతు చెల్లించకున్న గ్రామకమిటీ సభ్యులనుండి వసూలుచేస్తామని చెప్పుచున్నారు.తమ్ముగ్గురక్షించుకోవడానికి గ్రామకమిటీలసభ్యులు రైతుల పీడించి వసూలుచేస్తున్నారు. ప్రభుత్వంవారు ఇటీవల తమ ప్రకటనద్వారా, ఎనిమిదిఅణాలకన్న తక్కువపండిన రైతులనుండి సగముధాన్యమును నాలుగు అణాలకంటె తక్కువపంటపండిన రైతులను మినహాయించవలెనని చెప్పినప్పటికీ ఈజిల్లాలో కాని,వ్యతిరేకముగా అమలుజరుగుతున్నది. రైతులు పైవిధంగా మాఫీలు లేక మినహాయింపులు కోరితే వేర్వేరు కారణాలు చెప్పి కోరికను త్రోసిపుచ్చుతున్నారు వీరుచెప్పే కారణములలోఒకటి ఇపుడు చేయలు లేవుకాబట్టి ఎంతపంటపండిందనేది, నిర్ణయించుటకువీలు లేదని అతికాఠిన్యంగా నిర్దాక్షిణ్యంగా ధాన్యం వసూలుచేయబడుతున్నది. ఈ విధముగా ప్రభుత్వంవారు ప్రకటించినమాఫీలు, మినహాయింపులు, కరీంనగరంజిల్లాకు ఉపకరించడంలేదు.

(పెన్‌నోటు (ప్రభుత్వప్రకటన)లో స్థానికావసరాలకు ప్రాముఖ్యతయివ్వబడునని నొక్కిచెప్పబడినది. ధాన్యంరాబట్టడంలో స్థానికఅవసరాలకు ప్రాముఖ్యంఇవ్వబడునను సూత్రాన్ని నిర్వచించినారు. అందువలన పంటభాగం వసూలుచేయునప్పుడుగూడ రైతులఅవసరాలను దృష్టిలోపెట్టుకొనవలయును, లేనిచో జీవితంనిలుపుకొనడానికి అవసరమైన ఈసూత్రము; హాస్యాస్పదమైన రైతునిరాకరించుటయే అవుతుంది, ఇంతేకాకుండ గ్రామ అవసరాలనుగూడ దృష్టిలోనుంచుకోవలెను. పైన తెలిపిన అంశాలనుబట్టి రైతులలో అధికసంఖ్యాకులేగాక, వ్యవసాయకూలీలు ఇతరవృత్తులవారి స్థితికూడ భయానకమైపోతుంది పూర్వం రైతులు ధాన్యం అప్పుగాను, నాగులమీదను దొరకుతుండేది. కాని ఇప్పుడు అదికూడసాధ్యంకాదు. ఇప్పటి నుండియే ధాన్యంకొరత గ్రామాలలో ఏర్పడింది. ఎందరో ఉపవాసాలుగూడ చేస్తున్నారు. ఒకటి,గ్రామంలో ధాన్యంకొరతగానుండె రెండవది ఇప్పటికే చాలా ధాన్యం బయటిజిల్లాల కెగుమతి అయింది. కాబట్టి ఎగుమతిపాటునే ఆపివేయవలెను. పంటభాగం కాక ఇతరవిధాల వసూలుచేయబడే ధాన్యం నిలువలు గ్రామ,పట్టణవాసులకు సరఫరా చేయుటకు గ్రామములో వివిధ చోట్లలో గూడ గోదాములు ఏర్పరచబడాలి. ఈ పరిస్థితులపైన ప్రభుత్వంవారు పూర్తి జిల్లాను పంటభాగము వసూలువరకు మినహాయించవలెను. ఇందుకుగాను సాధ్యమైనంతత్వరలో ఆజ్ఞలు జారీచేయాలె. లేనియెడల జిల్లాలో భయంకరమైన కరువు ఏర్పడగలదు. ప్రభుత్వంవారు ప్రకటించినమాఫీలు, మినహాయింపు ఆజ్ఞలననుసరించి కిందిఅధికారులు, ఈజిల్లారైతులకు మినహాయింపు ఇవ్వడంలేదు. పంటభాగము జిల్లాలో వసూలు చేసినట్లయితే కరువుకుఆపే ఉద్దేశంతో అమలులోనికి వచ్చిన ఈస్కీమువలన ఈజిల్లాలో దాని అసల్ ఉద్దేశానికి భిన్నముగా కరువువ్యాపించగలదు. క్రింది అధికారులు రైతులకు మినహాయింపు యివ్వడానికి భయపడుతున్నారు. ఎందువలననంటె వారు అట్లు చేయడం మొదలుపెడితే ఈజిల్లా పరిస్థితుల ననుసరించి దాదాపు జిల్లాకు అంతయు మినహాయింపుక్రిందికివస్తుంది. ధాన్యం ఏమీవసూలు కాకపోతె ప్రభుత్వంవారు తమ్ముగట్టిగా సంకరిస్తారని, వారికి భయం. కాబట్టి మేము ప్రభుత్వాన్ని కోరేదేమనగా ఈవిషయంలో వెంటనేచర్యతీసుకోవాలె. కేంద్రమునుండి ఉన్నతాధికారులు కరీంనగరం వచ్చి దౌరాచేసి పరిస్థితులు కనుగొనవలెనని ప్రభుత్వమును కోరుతున్నాము. ప్రభుత్వంవారు చేసుకొనే విచారణసందర్భములో కరీంనగరం జిల్లా ఆంధ్రమహాసభసంఘము పూర్తి సహకారం చేయగలదు. ప్రభుత్వంవారికిన్నీ మా జనప్రజకు కావలెనని మేము కోరుతున్నాము, పంటభాగ వసూలుచేసిన దానిఫలితంగా ఈజిల్లాలోఏర్పడే కరువువలన పరిస్థితులు దారుణరూపము దాల్చగలవు. దేశపరిస్థితులు అతివిషమించిపోగలవు. [illegible] ఫునాస ఆబీకిస్తులు వసూలు ఇప్పుడేతరు[illegible]. పంట భాగాన్ని చెల్లించడానికే వ్యవసాయ [illegible]కరాలను అమ్ముకోవలసివస్తున్నదంటే కిస్తులు ఏవిధంగా చెల్లిస్తారో తెలియదు. ఈవిషయాన్నిగూడ ప్రభుత్వం ఆలోచించడం అవసరము ఈజిల్లాలో పరిస్థితులను అనుకూల్చ ప్రభుత్వందృష్టికి తెస్తూ మా విధిని తలంచుచున్నాము, ప్రభుత్వంవారు ఈ విషయం సానుభూతితో ఆలోచించి అవసరమైన ఆజ్ఞలు జారీచేస్తుందని దృఢంగా నమ్ముతున్నాము.

—

ధాన్యగ్రహణము - రైతుల మొఱలు

ధాన్యగ్రహణ వివరములు రైతుల కిప్పటికప్పుడు తెలియజాలక చాలా కష్టములు పొందుచున్నారు. ఈ శాసనములు అమలులోనికితెచ్చుటకు ప్రజాసహకారము చాలాఅవసరముకలదని ప్రజానాయకులు ఎన్నియోసారులు చెప్పినారు కేను తిరుగుచున్న గ్రామాలలోని కొన్ని విషయాలు ఇట్లున్నవి.

కొన్ని గ్రామాలలో వసూలైనజొన్నలు చెదలు (పురుగు) వల్ల చెడిపోవుచున్నవి. ఉదాహరణకు రాయపర్తి, సంగెం, వేలేరు, మున్నగునవి. ఈస్థానికి రైతు తగుపి కావలిసివచ్చుచున్నది.

చాలా గ్రామాలలో వుత్తరకార్తిలో పెట్టిన నాట్లు ఏమాత్రముపంటను తేలేదు. యొకరమునకు అయిదు,ఆరు,తూములకు ఎక్కువ పంట పండలేదు. తలపుమాలువిషయము దరఖాస్తుయిచ్చునది రైతులకు తెలియజాలక యివ్వనందున వారలు అటుపర్యాలోచిస్తూ ఇటు రెండుమూడుతూములధాన్యము యివ్వవలసివచ్చుచున్నది యింక రైతు కాయకష్టమువిత్తనముకూలి విచారింపబడుటలేదు.

రామవరం, మొంతలగు గ్రామాల వాస్తు తాలూకాదారువద్ద వరిధాన్యము పండలేదనియు, ప్రస్తుత స్కీమునమనుసరించి ధాన్యము యివ్వజాలమనియు దరఖాస్తునొసంగినారు. తహసీల్దారుగారు ఖాబిలు తలపుఅయిన పొలాలకు ధాన్యముతీసుకోమనియు నాఖాబిలతలపుకు తీసుకొందుమనియు సెలవిచ్చినారు. నాఖాబిలుతలపు ఒకగుంటకు (౫) శేర్ల ధాన్యమునకు ఎక్కువపండినచో భావింపబడును. ఇట్లయిచో ఒకయకరమునకు (౨౦౦) శేర్లధాన్యము పండినంత మాత్రమున పూర్తి పండినదని తలంచి సర్కారికం తీసుకొనడమే కాక ధాన్యగ్రహణ స్కీమునమనుసరించి ధాన్యము వసూలుచేయకూడదనియు (రుబా) పావుపంటపండినస్కీము ననుసరించి మినహాయించ యవసరము కలదనియు రైతులు మొరపెట్టుకొనినారు. ప్రభుత్వము యీ విషయము బాగుగా ఆలోచించునని యాశించుచున్నాము. మరియు యింతవరకు గ్రామాలలో వసూలైనధాన్యమును వెంటనేస్టోరుకు తెప్పించి కావలసినదని కోరుచున్నాను.

పెండ్యాల రామానుజరావు,
ఆంధ్రమహాసభ. ఆర్గనైజరు, వేలేరు ౨౮-౩-౫౩

—

సంస్కృతాంధ్ర విద్యార్థిసంఘము

(ఒ.వి.) వరంగల్ - ౨-౧-౧౯౫౩

ఆదివారం సాయంత్రం ౫ఘంటలకు శ్రీయుత ఆకారపు నరసింగంగారి శ్రీ కాశీ విశ్వేశ్వరాలయంలో శ్రీయుత తుయూల శింగరాచార్యులగారి అధ్యక్షతనపై సంఘసమావేశము జరుపబడినది. వైదిక కళాశాల ప్రధానోపాధ్యాయులగుఆమరవాది, నరసింగచార్యులగారు. ఆశీర్వచనశ్లోకములను చదివి, సంస్కృతభాషా ప్రాశస్త్యమును గూర్చియుపన్యసించిరి చాగంటి భాస్కరలింగంగారు, రమణారావు డాక్టరుగారును ఉపన్యసించిరి. సంస్కృతాంధ్ర కళాశాలా ప్రధానోపాధ్యాయులు,మ జమ్మలి భాస్కరశాస్త్రిలగారు, విద్యావిధానమునుగూర్చి యుపన్యసించిరి. వైదిక కళాశాల విద్యార్థులు నలుగురు సంస్కృతాంధ్ర పీఠికలలో ప్రశ్నోత్తరమాలికముగా సంభాషించి శ్రోతలకు కర్ణానంద మొనర్చిరి. శ్రీరాంచంద్ర చూళీ గారును ఉపన్యసించిరి. తర్వాతవకత్వ వ్యాసరచనలలో ఉత్తీర్ణులైన సంస్కృతాంధ్ర కళాశాల విద్యార్థులకును. ఆంధ్రపారశాల విద్యార్థులకును బహుమతులొసంగబడెను

సంఘకార్యదర్శియగు అమరవాది వెంకటనరసింహాచార్యులగారికి ధన్యవాదములతో సభ జయప్రదముగా జరుపబడెను. వైష్ణవ విద్యార్థిసంఘ సమావేశమకూడ ఇందులో జరుపబడెను.

—

రేషన్ పద్ధతి ఉండే బొంబాయిలో వింత అనుభవం

బొంబాయినగరంలో ఆహారపదార్థాల రేషన్ పద్ధతి కొన్ని నెలలనుండి అమలులోనున్నది అక్కడ రేషన్ ప్రారంభమైన కొన్నిదినాలకు బియ్యంచాలినన్ని దొరకవు కాబట్టి సజ్జలు పుష్టికరమైనవి, వాటిని కూడా కలిపి వాడండి అనే ప్రచారము ప్రారంభించిరి ఇపుడు ఈ జనవరి ౧వ తేది నుండి అక్కడ గోధుమలు కావలసినవారలకు పూర్తిగా గోధుమలీయక మూడుపాళ్ళు మాత్రమే గోధుమలిచ్చి, తక్కినఒక పాలు బార్లీ ఇచ్చెదమనుచున్నారు. బార్లీనిమాత్రము అడిగినచో గోధుమలనుచేర్చకుండ ఇచ్చెదరట. ఈ రెండు ధాన్యాలను ఇచ్చేటప్పుడు ఏ ధాన్యానికి దానిని వేరుగా నిచ్చెదరు గాని రెంటిని కలుపరట. ఇంతవరకు ఇచ్చుచుండే గోధుమ రొట్టెలవిషయంలో కూడ జనవరి ౧వ తేది నుండి మూడుపాళ్ళు గోధుమపిండితో ఒకపాలు బార్లీ పిండికలిపి రొట్టెచేయబడుననినారు. బార్లీచాలా పుష్టికరమైనది, బొంబాయిలో పరీక్షించిచూచినాము. గోధుమపిండి, బార్లీపిండికలిపిచేసినరొట్టెలు రుచికి పూర్తిగోధుమపిండిరొట్టెలవలెనే ఉండును అని డిసెంబరు౩౦వ తేదినాటి ప్రభుత్వప్రకటనలో ప్రచారముచేయబడినది.

రేషన్ కుముందుదుకాణాలలో దొరకుచుండిన ధాన్యములయు రేషన్ ప్రారంభమయేసరికిసరిగా దొరకకుండాపోవడము చాలా విచిత్రవిషయము

ఈసందర్భములో మన హైదరాబాదు(దక్కన్)లో ధరలకంట్రోలు మళ్లీవచ్చినతర్వాత ఒక అంశం గమనించదగినది. బెల్లము రూ౧కి ౩౹౻అనిఅన్నారు. కాని ఏదుకాణంలో అడిగినా బెల్లలేదంటున్నారు, అక్కడ ఎక్కడనో సిద్ధంబరబజారులో ౫౦టల కొద్దీకాచుకొనియున్నవారల అధరకుబెల్లంచిక్కునని కొందరన్నారు. కాని ఈబెల్లానికై ఈవిధంగా ఎన్నిమార్లు అవసరమైతే అన్నిమార్లుతిరుగుచు, కాలమువ్యయముచేయుటకు, పనులకు పోయ్యేవారల కెవ్వరికితీరికఉంటుంది. సరిగాదొరకని బెల్లయూ౧కి ౩౹౻అన్నా, ఇంకా ఎక్కువఅన్నా ప్రయోజనమేమి?

రేషన్, ధరలకంట్రోలు అను చర్యలప్రభావము ఈవిధంగావరకులు దుకాణాలలో దొరకకుండేటట్లుచేయుటలో వినియోగంకావడం విచిత్రంకాదా?

పీర్ పగారో ఇంకా బ్రతికి ఉన్నాడని హుర్ లనమ్మకం

పీర్ పగారోను సైనికశాసనము క్రింద అశోక మార్షాలక్రింద ఉరిదీసినట్లు చెప్పబడినది కానివారింక బ్రతికి ఎక్కడనో అడవిమధ్య దాగియున్నట్లు హుర్ లు నమ్ముచున్నారని సింధురాష్ట్రప్రభుత్వపు శాఖమంత్రియగు యం. హెచ్. గజ్దారుగారు జనవరి ౧వ తేదీన బొంబాయికి వచ్చినపుడు తెలిపినారు. ఇపుడుఆరాష్ట్రంలో సైనికాధికారులకును ప్రభుత్వపు అధికారులకును చిక్కకుండ తప్పించుకొనిన పేకొద్దిమందియో హుర్ లు మాత్రమే బందిపోటులను, హత్యలను అక్కడమాత్రమే జేయుచున్నారనిరి,

ఇపుడుహుర్ లను శాంతంగాజీవనం చేసే ప్రజలనుగాజేయుటకై సింధుప్రభుత్వము వారుఒకహుర్ సంస్కార ప్రణాళికను ఏర్పాటు జేసికొనినారట.

హుర్ లు ఎక్కువగాఉండేసంఘర్ ఖిప్రో అను రెండుతాలూకాలలో నిర్బంధప్రాథమిక విద్యను ఏర్పాటుజేతురట మాఖిధక్ ప్రదేశమురంచదరపుమైళ్ళుబరద భూమి. ఇక్కడ దట్టములైన అడవులు, గుహలు, ఇంతవరకుఎవరునుచూడనిప్రవాహములుగలవు. ఇక్కడ దాగియుండే హుర్ లను వెంటాడ బోయినవారలు సజీవులై రాలేరు ఈప్రదేశమును రూ౧౦లక్షలు పెట్టిబాగుజేయించి హుర్ లను, ఇతరులను ఇక్కడ జేరచిన్న వ్యవసాయకులుగాజీవనము జేయునట్లుజేయుటకై ప్రభుత్వము వారుసంకల్పించియున్నారు.

అల్లాబక్సుగారిని చంపుటకు కారకులు సబవుచున్న అయినగురు హుర్ లపైఅభియోగము యొక్కవిచారణ జనవరి౧౫వ తేదిన సుక్కూరులో ప్రత్యేకన్యాయాధికారి సమక్షములో ప్రారంభమగునని గజ్దారుగారు చెప్పిరి.

గొప్ప జర్మను యుద్ధనౌక ముంచబడుట

నార్వేఉత్తరపు కొసననార్త్ కేప్ అను దానివైపు నసముద్రము ను ప్రసిద్ధమైనజర్మను యుద్ధనౌక షార్న్ హార్స్ట్ అనుపేరుగల బ్రిటిషు క్రూయిజరునౌకచే ముంచివేయ బడినది ౧౯౪౧ నుండి ఈనౌక బ్రిటిషు విమానాలచేతను, బ్రిటిషునౌకల చేతను ఎన్నియో దెబ్బలనుతినితప్పించుకొనసాగి వెంది తిరిగి తిరిగిఆఖరుకు ఇపుడువినాశము జెందినది.

బాంబు ప్రేలుడు

కరాచి, జనవరి 3

జనవరి ౨వ తేదిన కరాచినగరపరిసరమందు ఒకచోట ఏదియో ప్రేలినది. అదిబాంబుఅనుచున్నారు, పశువులను మేపుకొనుచుండిన ఇద్దరుపసులకాపరులకుగుండ్రని ఒకవస్తువు కనిపించగా దానినిరాతితో పగులగొట్టయత్నించిరట. వారలిరువురును వెంటనే మరణించిరి. ఆ ప్రేలుడుజరిగిన చోటినుండి గాజుపెంకులను, మేకులను పోలీసు పట్టుకొనిపోయినారు. (అ-ప్రె)

విక్రమోత్సవవిశేషముగా సంస్కృతవార్తా పత్రిక

బొంబాయి, జనవరి 3

రాబోవు ఏప్రిలునెలలో విక్రమోత్సవమునకు జ్ఞాపికగానుండుటకై 'దివ్యభారతి' అనుపేరుతో సంస్కృతవారపత్రిక నొకదానిని వార్తలను తెలుపుటకు ప్రచురించదలచినారు. ఇందుకై గొప్ప సంస్కృతవిద్వాంసులు సంపాదకులుగాగల ఒక సంపాదకవర్గము ఏర్పాటుచేయ బడుచున్నది ఈసంపుటముకై కాళిదాసును గురించియు, భాసుని గురించియు, విక్రమార్కమహారాజుగారి జీవితచరిత్రను గురించియు పరిపాలనను గురించియు సమాచారములు సేకరింప బడుచున్నవి

లెబనాన్ నుండి ఫ్రెంచివారి అధికారమును పూర్తిగా తొలగించు యత్నము

ఇపుడు సిరియాలోను లెబనాను లోనుకొన్ని పన్నులను ఫ్రెంచిఅధికారులు వసూలు చేయుచున్నారు ఇకమీద ఆఅధికారములను సిరియా లెబనానుల ప్రభుత్వములే స్వీకరించుటకును, విదేశములలో ఈరెండు ప్రభుత్వముల పక్షమున రాయబారులు చేయుకుండ ఇకమీద స్వకీయులైనరాయబారుల చేయించుటకును ఏర్పాటులు నాలోచించి జనరల్ కాట్రూ గారితో వాటి విషయమున రాయబారుసజరుపుటను గురించి—ఆరెండు ప్రభుత్వముల ప్రతినిధులును షాటూరావద్ద ఆలోచించుటకు సమావేశమైనారు.

భారత దేశానికి ముందుకు కమ్యూనిస్టుప్రభుత్వమే

లాహోరు, జనవరి3

వాయవ్య సరిహద్దురాష్ట్రపు పూర్వ ప్రధాని డాక్టర్ ఖాన్ సాహెబ్ గారు ఇక్కడ పత్రికల ప్రతినిధులడిగిన ప్రశ్నలకు జవాబులిచ్చుచు కాంగ్రెసు - రు ఆమోదించిన ఆగస్టునెల తీర్మానమును ఉపసంహరించవలసినదని కోరుచున్నవారలు బ్రిటిషుప్రభుత్వముచే అట్లు కోరుటకై డబ్బిచ్చి నియోగించబడినవారలై యుండవలెనని చెప్పిరి.

కాంగ్రెసు జపానీయులయెడ అభిమానము గలదనుచు బ్రిటిషుప్రభుత్వము కాంగ్రెసునుచెరగొట్టజూచుచున్నది, కాని కాంగ్రెసుసామ్రాజ్యపద్ధతికే ఇష్టపడదు. సామ్రాజ్యకాంక్షులలోకల్ల మిక్కిలి అన్యాయులైనవారు జపానువారు భారతదేశానికి ముందుకు ఏర్పడేప్రభుత్వము కమ్యూనిస్టుప్రభుత్వమై యుండగలదు గాంధి మహాత్ముడు అందరికంటెను పెద్ద కమ్యూనిస్టు

ఇటీవల సరిహద్దురాష్ట్రమందు శాసనసభలో ఖాళీయైనస్థానములను భర్తీజేయుటకు జరిగిన ఎన్నికలలో అధికారులు వేలుపెట్టినారు. ఇందువల్ల ప్రజలకిష్టముకాకుండ వారల కంటగట్టిన రాజ్యాంగసంస్కరణములు ఎట్టిబూటకమైనవో బోధపడగలదు విదేశీయుల అధిపత్యము తొలగినగాని ఇండియాలో నిజమయిన ప్రజాస్వామిక వ్యవస్థ కుదరజాలదు.

సరిహద్దురాష్ట్రంలో గ్రామాలలో జమీందారులవంటి స్వార్థపరులైనముస్లింలీగును అండగానున్నారు. ఆఅండగానున్నవారలు బ్రిటిషుసామ్రాజ్యమును బలపరచుచుందురు. పట్టణాలలోముస్లింలీగును కొంచెమైనా ఎక్కువ అను చరబలము ఉన్నదాయనునది సందేహము.

పోయిన శాసనోల్లంఘనములో సరిహద్దురాష్ట్రమందు సుమారు ౧౫వేలమంది కాంగ్రెసువారలు ఖైదుచేయబడియుండిరి, వారిలో ౧౦౦ మంది ఇంకను, జెయిళ్ళలోనేయున్నారు. (అ ప్రె)

దేశారోగ్యమునకై వైద్య మహాసభ వారి సూచనలు

అహమ్మదాబాదు నగరములో జనవరి 1వ తేదిన సమాప్తమైన 20వ అఖిలభారత వైద్యమహాసభ యందు భారతదేశారోగ్యమునకై కొన్ని సూచనలు తీర్మానములుగ చేయబడినవి. ఆరోగ్య రక్షణమునకును, రోగచికిత్సకును దేశానికంతటికి సరిపోవు ఒక ప్రణాళికను రచించుటకై ఒక కేంద్ర సమితియు, దానికి శాఖలుగ రాష్ట్ర సంఘములును ఏర్పాటు చేయబడవలెను. ఈ సంఘములు రోగములు రాకుండ ముందుగా వారించుపద్ధతి, ఆరోగ్యపోషణము, రోగచికిత్సలను విషయములను గురించి ఆలోచించవలెను.

దేశమంతటను కూరగాయలు, పాలతో సహా అన్ని ఆహారపదార్థములను ఒక్కొక్కరికి కొలత ప్రకారము లభింపజేయుటకు ఏర్పాట్లు చేయవలెను. ఈ దేశానికి కావలసిన ఆహారమంతయు ఈ దేశములోనే పండునట్లు చేయవలెను.

గ్రామాలకుకూడ రేషన్ ఏర్పాటు చేయండి

అహమ్మదాబాదు, జనవరి 3

గుజరాతు కమ్యూనిస్టు పార్టీయొక్క కార్యదర్శియగు దినకర్ మెహతాగారు ఇండియాలో పట్టణాలకుమాత్రమే కాకుండా గ్రామాలకు కూడా రేషన్ ఏర్పాటు చేయవలెనని చెప్పిరి.

మైసూరు డిటెన్యూలకు బహిష్కారము

బెంగుళూరు, జనవరి 6

మైసూరు ప్రభుత్వమువారు భారతదేశ రక్షణ నిబంధనల ననుసరించి బెంగుళూరు సెంట్రల్ జెయిలులో బంధితులైయున్న పరశురాం, వెంకటేశు, ఫిలిప్ అనువారలను వదలివేసి వెంటనే సంస్థానము బయటికి పంపించవలెనని ఆజ్ఞ చేసినారు.

డిసంబరులో ఇండియాకు 83 వేల టన్నుల గోధుమలు

డిసంబరు నెలలో ఇండియాకు ఓడలలో 83 వేల టన్నుల గోధుమలు చేరినవి. త్వరలో ఇంకా ప్రవక్కువరానున్నవి.

పోయిన ఆక్టోబరు నెలనుండి మొత్తము 3 ఓడలలో ఇండియాకు గోధుమలు చేర్చబడినవి.

యుద్ధము ముగిసినా రేషన్ పద్ధతి వదలదట!

ఇండియా ప్రభుత్వానికి రేషన్ ఏర్పాటులను గురించిన విషయాలలో సలహానిచ్చు అధికారి డబ్ల్యు. హెచ్. కిర్బీగారు జనవరి 1వ తేదిన అహమ్మదాబాదునగరంలో పత్రికల ప్రతినిధులతో ఆహార పదార్థములపై నిగ్రహము, రేషన్ ప్రకారము వాటిపంపకమునకై రాజశాసనము— ఇవి యుద్ధముతో ఆగిపోవు, ఏదోఒకరూపములో ఈ ఏర్పాట్లు నిలచియేయుండగలవు" అని చెప్పిరి.

సింధు శాసనసభలో జమీందారుల ప్రాబల్యము

సింధురాష్ట్ర ప్రధాని సర్ గులాంహుసేన్ హిదాయతుల్లాగారు డిసంబరు 31వ తేదిన బొంబాయి నగరములో పత్రికాప్రతినిధితో మాట్లాడుచు సింధుశాసనసభయగు అసెంబ్లీలోఉన్న 60 మంది సభ్యులలో 40 మంది జమీందారులేయని కాని ఈవిధమైన జమీందారుల ప్రాబల్యము తగదని తాను 'సిలిమిలేషన్ కమిటీ'కి చెప్పినను, ఇండియా ప్రభుత్వమువారు దానిని పృష్టించినారనియు, ఇపుడు ఆశాసనసభవారి తీర్మానములకు వ్యతిరేకముగ సింధురాష్ట్ర మంత్రివర్గమువారువర్తించుకొనుట కుదరనిదైనను తనమంత్రివర్గము జమీందారులకుభయపడక సింధురాష్ట్రములో బియ్యముధర మణుగుకు రూ 8/- కాక రూ 6/- ఉండుటకు ఒప్పుకొనుచున్నదనియు తెలిపిరి. ఇది బియ్యం తక్కువగాఉండే రాష్ట్రాలకు లాభమేకదాయని. సింధు రాష్ట్రంలో బియ్యపుధర ఇపుడు మణుగుకు రూ 8లుగ కంట్రోలు చేయబడియున్నది.

ఒరిస్సా అసెంబ్లీలో 2 కాంగ్రెసు సభ్యుల స్థానాల ఖాళీ

ఒరిస్సా అసెంబ్లీలో సభ్యుడైన ఉమాచరణ పట్నాయకు అను కాంగ్రెసుసేవకుని ఎన్నిక చెల్లజాలదని ఒరిస్సా ఎన్నికల కమిషనరు తీర్పుచేసినారు. ఇదేవిధముగ మరొక సభ్యుడును పూర్వము ప్రధానియునగు విశ్వనాథదాస్ గారి అసెంబ్లీ సభ్యుడుగనుండుట కర్హుడుకాడని అదే ఎన్నిక అధికారి తీర్పుచేసినాడు. ఈరెండు స్థానాలకును క్రొత్తసభ్యులను ఫిబ్రవరి 28వ తేదిలోగా ఎన్నుకొనవలెనని ప్రభుత్వముచే నిర్ణయించబడినది.

రఘునాద్ మల్ బ్యాంకర్

అబిడ్ రోడు హైద్రాబాదు దక్కన్,

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసమగు పద్ధతులలో జరుపబడును.

బ్రాంచీలు —

జేమ్సుస్ట్రీటు సికింద్రాబాదు

పత్తర్ ఘట్టి హైద్రాబాదు దక్కన్

వాడండి "సింప్లెక్సు" వస్తువులు "చార్ మినార్" బ్రాండు

అన్నిచోట్ల అమ్మబడును—

జనానా డబల్ బాయిల్డ్ లిన్సీడ్ ఆయిల్, ఫర్నిచర్ పాలిష్, పెయింట్లు, వార్నిష్, ఫినాయిల్ టర్పెంటైన్ మొదలగునవి

సోల్ ఏజంట్లు—

నేషనల్ ట్రేడింగ్ ఏజన్సీస్

61 జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు

ఫోన్ నెం 1527

B N Publicity]

హోనీమాసీన్ హోమియోపతిక్ దవాఖానా

సాగర్ టాకీసు ఎదురుగా

హైదరాబాదు-దక్కన్

నమ్మకమైనమందులు!! స్వల్పధరలు!!

మావద్ద అన్ని హోమియోపతి మరియు బయోకెమిక్ ఔషధములు అన్ని పొటెన్సీలలో ద్రావకములుగా గానిపొడిరూపకముగా గాని అమ్మకమునకు సిద్ధముగా యుండును.

మరియు

కుటుంబ ఔషధముల పెట్టెలు చిన్నతో లుపెట్టెలు, జేబుపెట్టెలు. హోమియో మరియు బయోకెమిక్ పుస్తకములు తెలుగులో మావద్ద దొరకును

Khan and Sons

స్వతశ్శక్తికర తైలమును మర్దించుటచే

నూతనజీవితము నూతనశక్తి హెచ్. రిజువినో

ఉపయోగించండి, ఆంధ్రసుహృద్దులచే ప్రసాదింపబడిన తైలస్నానజలన కౌషధము, ఇది ప్రకృతిసిద్ధమైన నూతనశక్తిని దీర్ఘాయువును సపాదించును. అన్నివిధముల అనారోగ్యములు, బలహీనతలు, బాధలు, పెనుగాను గొప్పలు, పక్షవాతములు, నరములవ్యాధులు, దగ్గులు మొదలగు సర్వరుగ్మతలనుహరము చేయును. చిరాకపడి మృత్యువునుభవమున యున్నరోగులు గూడ ఆశ్చర్యకరముగా స్వస్థత నందిరి.

కెమిస్టులందరివద్దను,

సయ్యద్ అబ్దుల్ రజాక్ అండుకో,

హైద్రాబాదు వారివద్దనుదొరుకును

అపూర్వసమయము! అపూర్వసమయము

కీ. శే. మహాకవి కాళ్ళకూరి నారాయణరావుగారిచే రచింబడిన గొప్పసాంఘిక నాటకమునను సరించి తయారు చేయబడిన అమోఘ చిత్రము

పురుషోత్తమరావు పిల్లలుపెండ్లికొచ్చారు ముందు పెద్దపిల్ల కాళిందికివరుణ్ణి వెదకటానికి నానాతిప్పలుపడ్డాడు కానివరకట్నములేకుండా ఎక్కడ దొరుకుతాడు?—పెండ్లిపేరయ్య కుదిర్చాడు సింగరాజు లింగరాజుగారి దత్తపుత్రుణ్ణి. రు.5000కట్నం దానితో పురుషోత్తమరావుసంసారందివాళ్ళా. ఈసంగతి గ్రహించి కాళింది ఆత్మహత్యచేసుకొంది అమెచెల్లెలు కమలనిచ్చివివాహం జరిపారు. పరమలోభిఅయిన సింగరాజులింగరాజు చర్యలున్నా తర్వాతకథ తెరపై చూడండి.

నటీనటులు అంతాసాన బట్టినరత్నాలే!

బలిజేపల్లి లక్ష్మీకాంతకవి, దైతా గోపాలం, తుంగల చలపతిరావు, శ్రీరంజని, కోటిరత్నం, పుష్పవల్లి,

ఆర్గోస్ టాకీస్

హిమాయత్ నగర్ రోడ్డు నారాయణగూడ డిపో వెనుక హైద్రాబాదు-దక్కన్

త్రిలింగ ఆరోగ్యబీడి

ఆనందమునిచ్చెడి ఆరోగ్యబీడీనే త్రాగండి

ఆరోగ్యబీడి అనగానే దానిసుగుణములు వేరేచెప్పవలసిన అవసరములేదు మాబీడీలు శ్రేష్ఠమైన పొగాకుచేమంచినీటిచే శుభ్రపరచిన తునికిఆకులతో నీడీలుతయారు చేయుటలో గొప్పఅనుభవము పొందినపనివాండ్రచే తయారుచేయించి బహుశ్రద్ధతో పరీక్షచేసినతరువాతనే ప్యాకింగుచేసి బజారులో అమ్మకమునకు పంపుచున్నవి ఈబీడీలు త్రాగువారికిఅయితే ఆనందము చేకూర్చునన్న మాటమేము చెప్పనక్కరలేదు ఒకపర్యాయము త్రాగిచూచిన దాని సుగుణము ఆనందము మీకే తెలియగలదు హైద్రాబాదుస్టేటులో విరివిగా సప్లయిచేయబడి అన్నిచోట్ల అమ్మబడుచున్నవి

మ.ఘ.వ నిజాం సర్కారువారిచే నెం. 279 క్రింద రిజిస్టరు చేయబడినది. మా బీడీలు కొనునప్పుడు యీ ప్రక్కన ఉన్న ట్రేడుమార్కును చూచి కొనండి నకిలీమాలును చూచి మోసపోవద్దు.

ఏజంట్లులేని ప్రతి దేశమునందును ఏజంట్లు కావలెను

ఒకొక్కఊరికి ఒక్కఏజంటునే నియమించవచ్చును కావలసినవారు మా వ్యాపారస్థానము మంచి లాభమును, అనుకూలమును కల్పించగలవు తెల్పుచుచేయగలను షరతులకు వేరే ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి

డి. చీఫ్ ఆర్గనైజరు

త్రిలింగ ఆరోగ్య బీడీకంపెనీ

కొత్తపల్లి — కరీంనగర జిల్లా

ఏజంట్లు హైద్రాబాదు, సికింద్రాబాదులకు	కరీంనగరం జిల్లాకు
ముంచు పరెయ్య	హాజీ షేక్ హాజీ అహమద్ సాహెబు
మహారాజుగంజ్ బజార్, హైదరాబాదు	కమీషన్ ఏజంటు మరియు జనరల్ మర్చెంటు,
సిద్దిపేట ఏజంట్లు —	కరీంనగరం
అలాజ్ పురి రఘునాథ్ సేట్	జనగాం, ఆలేరు, భోనగిరులకు
సిద్దిపేట	బండారు అగయ్య ఆలేరు

వస్తుగుణప్రకాశిక

పేజీలు 1168 — వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, భిషగ్వర నీటూరి నారాయణరావు పంతులుగారు ..., సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, తెలుగున ... వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు, గొప్పఔషధయోగములు నవీనవైద్యశాస్త్ర మతము ననుసరించి గుణములకు వివరింపబడినవి. రు. 5-0-0 మనీఆర్డరుపంపి దగ్గర కలుపుకోనగలరు. తెలుగుపనుపల చార్జీలు మేమే భరించి ప్రకటనము పంపుదుము.

9 డిశంబర్ 1943 నుండి ప్రారంభము

మినర్వావారి అత్యద్భుత చారిత్రిక చిత్రము

పృథ్వీవల్లభ్

ప్రఖ్యాత దర్శకుడు నటకుడు అయిన సొహరాబ్ మోడీ దర్శకత్వము

నటీ నటకులు.—

సొహరాబ్ మోడీ—దుర్గాఖోటె—మీన సాదిఖ్ అలీ — అమీర్ బాయి— మొదలగువారు—

నిషాత్ సినిమా

పుత్లిబౌలి హైద్రాబాదు

స్వర్ణమాలినీ వసంతకుసుమము.

జీర్ణజ్వరము, కఫజ్వరము, క్షయ, కఫముతో రక్తముపడుట, గర్భిణులకు కలుగుజ్వరము, కఫము, దగ్గు, ఆయాసము, గుండెదడ మొదలగువానిని తగ్గించి గర్భస్థశిశువును పోషించును

నెలకు సరిపడు 1 తులం మందు రూ 12 వి జ

చరకాశ్రమము 95 అగ్రహారం గుంటూరు

వరంగల్ ఏజంట్లు

సుభాను షేపరు వర్క్సు, రామన్న పేట.

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయలు
ఆరునెలలకు „ 3-10-0 „
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా కల్దారు
విడి ప్రతిక 0-1-6
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 18 — No 68 | Published on every Monday and Thursday· Hyderabad· Dn· | 10 — 1 — 1944

పాకిస్థాన్‌లోని సూత్రానికి కాంగ్రెసు అంగీకరించింది

ముస్లింలీగు కాంగ్రెసుతో నేరుగా మాట్లాడవలెను

డాక్టర్ సయ్యద్ అబ్దుల్ లతీఫ్‌గారి సూచన

హైదరాబాదు (దక్కన్), జనవరి 8

డాక్టర్ సయ్యదు అబ్దుల్ లతీఫుగారికి జిన్నా గారితోను, కాంగ్రెసు ప్రధానులతోను నడిచి యుండిన లేఖలన్నియు "పాకిస్థాన్ సమస్య" అను పేరుతో ఒక సంపుటముగా ఇప్పుడు ప్రకటితమైనవి. ఆసంపుటమున డాక్టర్ లతీఫుగారు వ్రాసిన ప్రస్తావనలో వారు ఇట్లు వ్రాసినారు.—

దేశములో అన్నిటిలోను పెద్దదైన రాజకీయపక్షమగు కాంగ్రెసు చాల ఎక్కువ స్వాతంత్ర్యము, కేంద్రప్రభుత్వమునకేయగా మిగిలిన అధికారము అన్నియు, విడిపోవుహక్కు, అన్యసేప్రభుత్వ అంగములను అనుభవించురాష్ట్రములు ఒకసమ్మేళనము (యూనియన్)గా కలియుపద్ధతి తనకిష్టమని తెలిపినది. ఈలక్షణములు పాకిస్థాన్ సారము.

ముస్లిం లీగుకు కేంద్రప్రభుత్వమనిన భయముగా నున్నది. కాని దానిని తప్పించగలమా? అట్టి యూనియనులోని కేంద్ర ప్రభుత్వము సంస్థానములు, రాష్ట్రములు కలిసి ఏర్పడే ఫెడరేషను యొక్క కేంద్రప్రభుత్వముకంటె భిన్నముగనుండగలదు యూనియనుయొక్క కేంద్రము ఒకరాష్ట్రము మరొకదానిపైగాని, ఒకతెగవారు మరొకతెగవారిపైగాని అధికారము చెలాయించకుండ అన్నిరాష్ట్రములను, అన్నితెగలవారలను దేశమంతటి క్షేమమునకు కలిసి పనిచేయుటకు తగినట్లుగా అన్నిరాష్ట్రములను ఒప్పుకొన్న విధానమును అనుసరించుచుండగలదు. అట్టి కేంద్రమును ఏర్పాటుచేసికొనవచ్చును దానివల్ల ముసల్మానుల హిందువుభయముండదు. తమకేమి కావలెనో ముస్లింలీగువారు తెలుపవలెను ఇందుకై ముస్లింలీగువారు కాంగ్రెసుతో నేరుగా రాయబారములు నడుపవలెను

ఖైదీవిడుదలకు ‘విచిత్రమైన’ షరతు

జనవరి 3వ తేదీ నాటి ‘ఫ్రీప్రెస్‌జర్నల్’ పత్రికలో ఒకవార్త తమాషాగా ప్రకటించబడినది ఒక మేజిస్ట్రేటు ఒక ఖైదీని కొద్దిరోజులతడు కోరుటవల్ల వదలుటకుగాను మూడుషరతులకు ఆఖైదీ ఒప్పుకొనవలెననినాడు. ఆ ఖైదీ ఆ తాత్కాలికమైన విడుదలసమయంలో శాసనోల్లంఘనంలో చేరరాదు కర్ఫ్యూ, విడుదలకాలముగనిర్ణయించబడినగడువు తీరిపోగానే జెయిలు సూపరింటెండెంటుకు వశపడవలెను అన్నిటికంటె మూడవది చిత్రమైనదని ‘ఫ్రీప్రెస్‌జర్నల్’లో సూచితమైనది అది ఏమనగా ప్రభుత్వమువారు ఆహారపదార్థములనమ్ముటలోను, ఆహారపదార్థాల ధరలను నిగ్రహించుటలోను ఆఖైదీ అడ్డుపడరాదట ఆ ఖైదీ "దొంగతనము, దొంగసంతకము అను చేయుట, మోసము చేయుట, ఒండిపోటుచేయుట" ఇవి చేయరాదను షరతు పెట్టబడలేదని ఆ పత్రికలో ఎత్తిపొడుపు మాట చేర్చబడినది.

వైదిక ప్రచారము

[ఒవి]

బొంబాయిలో కామాటిపురము ఆర్య సమాజముయొక్క ప్రబంధముచే తెలుగు మున్నూరు వాడిలో, డిసంబరు 27వ 28వ తేదీలలో వైదికప్రచారము అతివైభవముగ జరుపబడెను అందులో పండితబన్సీలాలువ్యాసు (హైదరాబాద్ దక్షిణ)గారు శ్రీరామకృష్ణ మరియు మహాఋషి దయానందుల వారి చిత్రములను "మేజిక్ దీపము"తో చూపించుచు వారిజీవనచరిత్రములను, గానము చేసిరి. పండిత లక్ష్మణరావు యోగిగారును, డాక్టరు కల్యాణదాసు [బి.ఎ.,ఎల్.ఎమ్.ఎస్] గారును ప్రాచీనసభ్యతను గూర్చి గంభీరోపన్యాసము చేసిరి ప్రతిరోజు 3,000జనసంఖ్యకంటె అధికముగ హాజరగుచుండిరి. కామాటిపురమున నుండు నిజాంప్రాంతీయులలో ఈప్రచారము మొదటిది, అవసరమునదయచేసిన విద్వాంసులను పుష్పమాలతో సన్మానించినపిదప శాంతిపాఠముతో సభ ముగిసెను.

నోటీసు

మింజానిబు చిమ్మపూడి కావేరమ్మ జవుజే చిమ్మపూడి రామలింగయ్య కులం బ్రాహ్మణులు వయస్సు34 సంవత్సరములు వృత్తి యింటనుండుట, సాకిన్ మవుజా తల్లంపాడు తాలూకా ఖమ్మంమెట్టు. జిల్లా వరంగల్

సమస్త జనులకు తెలియగలందులకు ఈ నోటీసు రూపకముగా తెలియపరిచేది ఏమనగా నా భర్తఅయిన చిమ్మపూడి రామలింగయ్యగారను బ్రాహ్మణుడు తల్లంపాడు గ్రామ నివాసులు నిస్సంతుగా మృతిచెంది యున్నారు ధర్మశాస్త్రప్రకారము నేను వారికి భార్య నవుటవల్లను, మరియు వారసు నవుటవల్లను వారిసమస్త అంత్యక్రియలు నేను నిర్వర్తించినాను తల్లంపాడు మరియు మద్దులపల్లి గ్రామాదులలో భూముల విషయములో మాల్ మహాకమాలో విరాసతు కోరితిని. అందుపైన పూర్తి విచారణాంతము తహసీలునుంచి నాపేర విరాసతు మంజూరు అయినది. మరియు ఫలసాయముకూడ సర్కారునుంచి నాకు వసూలు అయినది. ఒక అనామకుడు సుబ్రహ్మణ్యం అనువాడు తనకుతాను దత్తుడుఅని వెలిబుచ్చి తహసీలు, డివిజన్ మరియును బేదారీమహాకమాలలో రుజువుఅయ్యి అపీలు చేసినాడు, అవి నామంజూరు అయినవి ఇప్పుడు అక్రమముగా, అన్యాయముగా నేను దత్తుడనని స్థిరపరచ వలసినదిగా అదాలతు మున్సఫీ ఖమ్మంమెట్టులో రుజువు ఆయివున్నాడు దాని విచారణ జరుగుచున్నవి ముఖద్దమాలలో చిక్కులు, పేచీలు పెట్టవలెననే దురుద్దేశ్యముతో ఖమ్మం తాలూకా తల్లంపాడు, మద్దులపల్లి గ్రామాదులలో వుండబడే నా పట్టాభూములు మరియు యిల్లు నాహక్కుభుక్తములో నున్నటువంటివి విక్రయపరచదలచినాడని నాకు యిప్పుడు తెలిసినది కాని వారికి యీ భూములపైన ఏవిధమైనహక్కుబాధ్యత వుండలేదు వారు విక్రయముచేయ అర్హులుకారు ఇట్టిపక్షమున ఎవరైనను విక్రయించుకొనినయెడల అట్టి వారికి సదరుభూములు యిండ్లపైన హక్కులేక పోవుటయేగాక వాటినష్టఫలితము విక్రయించుకొన్నవారు అనుభవించవలసియుండును నా ఆస్తివిషయములో సుబ్రహ్మణ్యముగారు చేసిన మాహెదానుబట్టి వారిబాధ్యత యీ భూములు యిండ్లనుంచి తొలగిపోయినది కావున యావన్మందికి తెలియగలందులకయి ఈ గోలకొండ పత్రికలో ప్రచురణముచేయించనైనది రయ్యత్ పత్రికలో కూడా ప్రచురించితిమి ఇందులకు ప్రతి అలీజనాబు సబురిజిస్ట్రారు సాహేబు, మరి తహసిలుదారు సాహెబు తా ఖమ్మం గార్లకు పంపనైనది

ఇట్లు
చిమ్మపూడి కావేరమ్మ

పూర్వ మద్రాసు ప్రధానిగారగు సి. రాజగోపాలాచారిగారు ఉస్మానియావిద్యాపీఠ స్నాతకోపన్యాసమిచ్చుటకు హైదరాబాదుకు జనవరి నాడు రానున్నారు. ఆనాడు వారు సుల్తాన్ బజారు ఖాదీప్రచారక భవనము దర్శించి అచ్చట యుపన్యసించనున్నారు.

తేయాకు కథ 9



గృహమునందు తేనీరు సేవించుట

గమ్యస్థానము

మా ఫ్యాక్టరీలలో పొట్లములుపబడి ప్యాకింగుచేయబడిన, తేయాకు దేశమంతట నమ్మకమైన అమ్మకము దార్లద్వారా బట్వాడా చేయబడుటకు సిద్ధముగానుండును.

భారతదేశమందలి ముఖ్యకేంద్రము లన్నిటగల మా డిపోలనుండి మా అమ్మకము దార్లు తేయాకును తీసుకొందురు. మా ఫ్యాక్టరీలనుండి తాజా తేయాకు తిరిగి డిపోలలో నించబడుచుండును.

ఈవిధముగా కొనువారికి తాజా సరకు శీఘ్రకాలములో అందజేయబడుచుండుటచేత మీకు సేవించుటకు తాజాఅయిన సౌరభముగల తేయాకు నమ్మకముగా లభ్యమగుచున్నది.

బ్రూకుబాండు తేనీరు తయారు చేయునప్పుడు. అప్పుడుకాచిన నీటినిమాత్రమేవాడి తేయాకును నాలుగు నిమిషములు మాత్రమే మరుగనీయుడు

బ్రూక్ బాండ్

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Dn. Editor S Prathap Reddy, B. A., B. L